సంపుటి :02 సంచిక :94 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 29, మే 2025

ఉష్ణోగ్రతలు
కనిష్టం : 26
గరిష్టం : 34

## మహిళలు ఆర్థికాభివృద్ధికి 'డెయిరీ' ఏర్పాటు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



04

## నిర్లక్ష్యంపై పొంగులేటి ఆగ్రహం

- ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై ఇన్చార్జి మంత్రి సమీక్ష
- పాల్గొన్న మంత్రులు సీతక్క, సురేఖ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

04



## లీకువీరుల పనిపట్టమంటే
# నాపై ప్రతాపమా !



### ఇంటి ఆడబిడ్డను టార్గెట్ చేస్తారా?

- నేను అరెస్టయినప్పుడు గులాబీ నేతలు నోరెత్తారా?
- ఎంపీ ఎన్నికల్లో సొంత పార్టీ నేతలే ఓడించారు..
- బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రతిపాదన నిజమే..
- ఎప్పటికీ కేసీఆరే మా నాయకుడు
- నావద్దకు పార్టీ దూతలు వచ్చిన సంగతి వాస్తవమే..
- మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్

02

'చిలికి చిలికి గాలివానైనట్లు..' బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తమ పార్టీ అధినేత కేసీఆర్‌కు సంధించిన లేఖాస్త్రం ప్రకంపనలు సృష్టిస్తున్నది. లేఖ రాసింది.. తానే రాశానని అంగీకరించడం ఆ పార్టీలో కలకలం రేపింది. పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని అధికార కాంగ్రెస్, బీజేపీ నేతలు కొందరు వ్యాఖ్యానించగా, మరికొందరు కేవలం కవిత రాసిన లేఖ డైవర్షన్ రాజకీయాలని కొట్టిపడేశారు. అయితే.. తాజాగా గురువారం ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వచ్చి చేసిన చిట్ చాట్ బీఆర్ఎస్‌లో మరికొన్ని ప్రశ్నలు రేపుతున్నది. 'నేను పార్టీ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖను లీకు చేసిన వారి సంగతి తేల్చమంటే నాపై ప్రతాపమా? కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే నేతలెవరూ స్పందించకపోతే ఎలా? నాకు నీతులు చెబుతూ కోవర్టులు ఉన్నారంటున్నారు. నా మీద పడి ఏడిస్తే ఎలా? ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే మర్యాదేనా? ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు జరుగుతున్న సమయంలో తాను బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తానంటే పార్టీ అధినేత కేసీఆర్ వద్దని వారించారు' అని గుర్తుచేసుకున్నారు. మొత్తానికి ఆమె వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. గులాబీ పార్టీ శ్రేణుల్లోనూ గుబులు రేపుతున్నాయి. - అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

## ఆక్షేపణీయం

- క్షమించరాని విషయం
- దేవుడిపైన దండెత్తుతారా
- కవిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ రవీందర్ రావు

03





## అదిగో పులి.. ఇదిగో తోక!

- మంత్రివర్గ విస్తరణను నాన్చుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం
- పీసీసీ కార్యవర్గం కూర్పుపైనా ఇదే తరహా ధోరణి..
- తాజాగా మూడురోజుల పాటు సీఎం అక్కడే మకాం..
- తిరిగి వచ్చి మంత్రులకు విందు..
- మళ్లీ ఢిల్లీకి సీఎం.. ఈసారైనా స్పష్టత వచ్చేనా?

03

తెలంగాణలో మంత్రి వర్గ ప్రతిపాదన జీడిపాకంలా సాగుతూనే ఉంది. ఆ పదం విని వినీ ఉన్న కాంగ్రెస్ శ్రేణులకు మంత్రివర్గ విస్తరణ అనే అంశం బోరింగ్ టాపిక్‌గా మారింది. నెలల్లో ఒకటి, రెండు సార్లు సీఎం రేవంత్‌రెడ్డి హస్తినకు వెళ్లడం, పార్టీ పెద్దలను కలవడం.. మళ్లీ హైదరాబాద్‌కు వచ్చి మిన్నకుండటం. ప్రతిసారీ ఇదే సీన్ రిపీట్ అవుతున్నది. తాజాగా మూడురోజుల పాటు సీఎం ఢిల్లీలోనే ఉన్నారు. పార్టీ పెద్దలను కలిశారు. కానీ.. మంత్రి వర్గ విస్తరణపై ఎలాంటి స్పష్టత లేదు. ఇలాంటి సందర్భంలో బుధవారం రాత్రి తన క్యాబినెట్ మంత్రులందరికీ రాజధానిలో జూబ్లీహిల్స్‌లోని తన ఇంట్లో విందు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది.

-అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి



## పుష్కర ఆదాయం రూ.2.83 కోట్లు

కాళేశ్వరం వచ్చిన 30 లక్షల మంది భక్తులు

05

- ఇన్చార్జి డీటీసీ పాలనా అస్తవ్యస్థం
- డీటీఓ ఉన్నా పేరుకే
- వాటాల కోసం వారానికోసారి
- ప్రైవేట్ వ్యక్తులదే హవా?
- ఉన్నతాధికారికి ఏజెంట్ల ఫిర్యాదు
- అంతగా స్పందించని బాస్
- ఆర్టీఏలో ఆగమాగం

## రాంగ్ రూట్‌లో
# రవాణా శాఖ

05



రవాణా శాఖలో ఇన్ చార్జ్ పాలన నడుస్తోంది. పూర్తి స్థాయి ఉన్నతాధికారి లేకపోవడంతో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా పనుల నిమిత్తం ఆఫీస్‌కు వస్తున్న వాహన దారుల నుంచి పెద్ద మొత్తంలో లంచాలు దండుకుంటున్నట్లు సమాచారం. ఆఫీస్ వ్యవహారాలను చక్కబెట్టాల్సిన ఇన్ చార్జ్‌గా ఉన్న ఉన్నతాధికారి చుట్టపు చూపులాగా వారానికొకసారి ఆఫీస్‌కు వచ్చి తనకు రావాల్సిన ముడుపులు పట్టుకెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా హనుమకొండ ఆర్ టీఏ కార్యాలయంలో పాలన గాడి తప్పిందనే ప్రచారం జరుగుతోంది.

– అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి

# చోరీ కేసులో నిందితుడి అరెస్ట్



అక్షర దర్బార్, ఆత్మకూర్ : ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన నాగనబోయిన శివరాజ్ అదే గ్రామానికి చెందిన చీకటి పద్మ ఇంట్లో చోరికి పాల్పడిన బంగారం వెండి వస్తువులను స్వాధీనం చేసుకొని, నిందితుడిని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. ఏసీపీ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 25న పెద్దాపురం గ్రామానికి చెందిన చీకటి పద్మ ఇంటిలో చొరబడి 8.5 గ్రాముల బంగారం రెండు కేజీల వెండి వస్తువులు గుర్తుతెలియని వ్యక్తులు ఆపరించుకొని పోయినారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది అప్పటినుంచి పోలీసులు నిందితుల కోసం, నిఘ పెట్టి గాలింపు చర్యలు చేపట్టారు. పాత నేరస్తులను విచారణ చేశామన్నారు. ఒక వ్యక్తిపై అనుమానం వచ్చి పెద్దాపురం గ్రామానికి చెందిన శివరాజ్ 21 అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నిజాన్ని ఒప్పుకున్నాడు. చోరీ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, శ్రీనివాసులను ఏసీపీ అభినందించారు. కార్యక్రమంలో సీఐ సంతోష్, ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు

**బిజెపి దామెర మండల అధ్యక్షుడు**
**వేల్పుల రాజ్ కుమార్**



అక్షర దర్బార్, పరకాల : మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మొక్కవోని దీక్షతో, అణగారిన వర్గాల న్యాయాన్ని సాధించేందుకు తన జీవితాన్నే అంకితంగా మారుస్తూ ఉద్యమం నడిపించిన ప్రముఖ సామాజిక నాయకుడు అన్న మందకృష్ణ మాదిగ 2025 సంవత్సరానికి గాను పద్మశ్రీ అవార్డు స్వీకరించిన సందర్భంగా దామెర మండల బిజెపి అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## లీకువీరుల పనిపట్టమంటే

# నాపై ప్రతాపమా!



- ఇంటి ఆడబిడ్డను టార్గెట్ చేస్తారా?
- నేను అరెస్టయినప్పుడు గులాబీ నేతలు నోరెత్తారా?
- ఎంపీ ఎన్నికల్లో సొంత పార్టీ నేతలే ఓడించారు..
- బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రతిపాదన నిజమే..
- ఎప్పటికీ కేసీఆరే మా నాయకుడు
- నావద్దకు పార్టీ దూతలు వచ్చిన సంగతి వాస్తవమే..
- మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చిట్ చాట్

**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై గురువారం ఎమ్మెల్సీ కవిత స్పందించారు. మీడియాతో కాసేపు ముచ్చటించారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో జవాబులిచ్చారు. ఇంతకీ ఆమె ఏమన్నారంటే 'పార్టీ అధినేత కేసీఆర్‌కు తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయింది? లీకులను కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియా సభ్యులు నాపై విమర్శలు గుప్పిస్తున్నారు. లీకు చేసిన వారి సంగతి తేల్చమంటే నాపై ప్రతాపమా?కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే నేతలెవరూ స్పందించకపోతే ఎలా? నాకు నీతులు చెబుతూ కోవర్టులు ఉన్నారంటున్నారు. నా మీద పడి ఏడిస్తే ఎలా? ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే మర్యాదేనా? ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు జరుగుతున్న సమయంలో తాను బీఆర్ఎస్కు రాజీనామా చేస్తానంటే పార్టీ అధినేత కేసీఆర్ వద్దని వారించారు' అని గుర్తుచేశారు.

**- కుట్రపూరితంగా నన్ను ఓడించారు..**

'లోక్ సభ ఎన్నికల సమయంలో నేను బీఆర్ఎస్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశా. నన్ను సొంత పార్టీ నేతలే కుట్రపూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ నాకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా కాంగ్రెస్, భాజపాపై విమర్శలు చేయాలి గానీ.. నాపై దాడి చేస్తే ఎలా ? జైలులో ఉన్నప్పుడే బీజేపీలో పార్టీ విలీన ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించా. బీఆర్ఎస్ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ ఎప్పటికీ స్వతంత్రంగా ఉండాలన్నదే నా కోరిక. నేను రిమాండ్ ఖైదీగా తీహార్ జైలులో ఉన్నప్పుడు మా పార్టీ నేతలెవరూ నోరు విప్పలేదు. నాపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టలేదు. మరోవైపు నేను కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపినట్లు జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం. బీఆర్ఎస్లో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు.. ఆయన నాయకత్వంలోనే పనిచేస్తాను. వెన్నుపోటు పొడవడం నా లక్షణం కాదు... నేరుగానే పోరాడతాను. కొత్త పార్టీ అవసరం లేదు.. ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలు. లేఖలో నేను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుందా? నేను కడుపులో విషం పెట్టుకుని బయటకు నవ్వుతూ ఉండలేను. నా తండ్రికి వందల లేఖలు రాశాను.. తప్పేంటి?సాధారణంగా కేసీఆర్ లేఖను చదివాక చింపుతారు. ఈసారి అలా చింపలేదు. కుట్ర ఎవరు చేశారో నాకు తెలియదు.' అని వ్యాఖ్యానించారు.

**- దూతలు వచ్చిన సంగతి నిజమే..**

'నా తండ్రిని, నా కుటుంబాన్ని వదిలి నేనెందుకు వెళ్తాను? నా కుటుంబానికి నన్ను దూరం చేసే ప్రయత్నం జరుగుతున్నది. దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలి. నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారు. నేను ఎవరి నాయకత్వం కింద పనిచేయను.. కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. పార్టీ పెద్దలు దామోదర్‌రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో నాకు తెలియదు. వాళ్లిద్దరూ ఎవరికి దగ్గరో తెలుసు కదా. వేరే నేత అంశంలో స్పందించిన పార్టీ.. నా విషయంలో ఎందుకు స్పందించడం లేదు? బీఆర్ఎస్ బలహీనమైతే కాంగ్రెస్, బీజేపీకి లాభం చేకూరుతుంది. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి కానీ.. 'ఎక్స్'లో పోస్టులకు పరిమితమైతే ఎలా?'' అని కవిత ఘాటుగా వ్యాఖ్యానించారు.

**కవిత వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందిస్తారా?**

**కవిత ఇప్పటివరకు రాసిన లేఖ, తాజాగా మీడియా ముందుకు వచ్చి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందిస్తారా? తన కుమార్తెపైన ఎలాంటి చర్యలైనా తీసుకుంటారా? లేదా క్షమించి వదిలేస్తారా? అన్నది ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎలా స్పందిస్తారనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.**

**- నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర..**

దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి నాపై పోరాడుతామంటే ఎలా? దొంగల్ని పట్టుకోమంటే చేతగాక నాపై ప్రతాపం చూపితే ఎలా? పార్టీ నాది అని ప్రతి ఒక్కరూ పోరాడితే నే ఫలితం ఉంటుంది. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే.. కేవ లం 'ఎక్స్'లో పోస్టు పెట్టి వదిలేస్తే ఎలా? నేను ఏనాడూ పదవుల కోసం పోరాడలేదు. కడుపులో బిడ్డను పెట్టు కుని తెలంగాణ ఉద్యమంలో సైనికురాలిగా పని చేశా ను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన ఉన్నారు తప్ప.. చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి? వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్.. గౌరవం ఉంటుంది. తెలంగా ణ జాగృతి ఉద్యమ సంస్థ.. అది ఇవాళ పుట్టింది కా దు. పార్టీ చేయని కార్యక్రమాలను జాగృతి తరఫున చేస్తున్నాను. సాంస్కృతిక, సమకాలీన అం శాలపై బలంగా పోరాడాం' అంటూ చెప్పుకొచ్చారు.

**బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రతిపాదన నిజమే : ఎమ్మెల్యే రాజాసింగ్**

బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేసే ప్రతిపాదన వచ్చిందంటూ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ గురువారం ఓ ప్రకటనలో సమర్థించారు. బీఆర్ఎస్ లోని కోవర్టులే తనని ఓడించారంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేయగా, రాజాసింగ్ ఆ వ్యాఖ్యలపై స్పందించారు. ఆఫ్ ది రికార్డ్ కవిత బీజేపీతో మాట్లాడింది నిజమేనని తాను భావిస్తున్నానని అన్నారు. 'పెద్ద ప్యాకేజీ దొరికితే బీజేపీ నేతలు కూడా బీఆర్ఎస్‌తోనే కలిసిపోతారు. మా వాళ్లు కుమ్మక్కయ్యారు కాబట్టే బీజేపీకి నష్టం' అని వ్యాఖ్యానించారు.

# ధాన్యం తరలించేందుకు వాహనాలు ఏర్పాటు

**తొర్రూరు తహసీల్దార్ శ్రీనివాస్**

అక్షర దర్బార్, తొర్రూరు : కొనుగోలు కేంద్రాలలో కాంటాలు పెట్టి సిద్ధంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్దకు వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని తొర్రూరు తహసిల్దార్ జి. శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెవెన్యూ సిబ్బంది, ఆర్టీవో సిబ్బంది సంయుక్తంగా పాలకేంద్రం దగ్గర తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా తొర్రూరు తహసిల్దార్ మాట్లాడుతూ... తొర్రూరు మండలంలోని పలు గ్రామాల కొనుగోలు కేంద్రాలలో వాహనాల కొరత ఉండడంతో పాలకేంద్రం వద్ద తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి అవసరం ఉన్న కొనుగోలు కేంద్రానికి తరలించి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. చికటాయపాలెం, వెలికట్ట, చర్లపాలెం, అమ్మాపురం, గుర్తూరు, గోపాలగిరి, నాంచారి మడూర్, హరిపిరాల గ్రామాలకు 15 లారీలు, రెండు డీసీఎంలను తరలించి ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా కాంటాలు పెట్టి సిద్ధంగా ఉండి వాహనాలు లేకపోతే వెంటనే మాకు తెలియజేస్తే వాహనాన్ని పంపిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తొర్రూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) బషీర్, సిబ్బంది యశ్వంత్, శ్రీనివాస్, ప్రశాంత్, సుధాకర్, రమేష్, ఆర్టీవో సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# మాలలకు మంత్రి పదవి ఇవ్వాలి

- మాల పారిశ్రామికవేత్తల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనాల సురేష్



అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: రాష్ట్ర మంత్రివర్గంలో మాల కులస్తులకు మంత్రి పదవి ఇవ్వాలని మాల పారిశ్రామికవేత్తల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనాల సురేష్ తెలిపారు. గురువారం ఆయన మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మాలలంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి ఏకపక్షంగా కాంగ్రెస్ కు ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాలలకు తీరని అన్యాయం చేస్తుందని కనీసం ఇప్పటి వరకు మాలలకు మంత్రివర్గంలో చోటులేదని , మాలలకు మంత్రిపదవి వెంటనే ఇవ్వాలని మాల పారిశ్రామికవేత్తల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనాల సురేష్ తెలిపారు నామినేటెడ్ పదవులలో కూడా మాలలకు పూర్తిగా అన్యాయం జరిగిందని , విద్యా, ఉద్యోగాల తోపాటు సంక్షేమ అభివృద్ధి పథకాలు సైతం మాలలకు దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మాల పారిశ్రామికవేత్తల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనాల సురేష్ ఆరోపించారు.





# అదిగో పులి.. ఇదిగో తోక !

## మంత్రివర్గ విస్తరణను నాన్చుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం

- పీసీసీ కార్యవర్గం కూర్పుపైనా ఇదే తరహా ధోరణి..
- తాజాగా మూడురోజుల పాటు సీఎం అక్కడే మకాం..
- తిరిగి వచ్చి మంత్రులకు విందు..
- మళ్లీ ఢిల్లీకి సీఎం.. ఈసారైనా స్పష్టత వచ్చేనా?

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: తెలంగాణలో మంత్రి వర్గ ప్రతిపాదన జీడిపాకంలా సాగుతూనే ఉంది. ఆ పదం విని వినీ ఉన్న కాంగ్రెస్ శ్రేణులకు మంత్రివర్గ విస్తరణ అనే అంశం బోరింగ్ టాపిక్గా మారింది. నెలల్లో ఒకటి, రెండు సార్లు సీఎం రేవంత్రెడ్డి హస్తినకు వెళ్లడం, పార్టీ పెద్దలను కలవడం.. మళ్లీ హైదరాబాద్కు వచ్చి మిన్నకుండటం. ప్రతిసారీ ఇదే సీన్ రిపీట్ అవుతున్నది. తాజాగా మూడురోజుల పాటు సీఎం ఢిల్లీలోనే ఉన్నారు. పార్టీ పెద్దలను కలిశారు. కానీ.. మంత్రి వర్గ విస్తరణపై ఎలాంటి స్పష్టత లేదు. ఇలాంటి సందర్భంలో బుధవారం రాత్రి తన క్యాబినెట్ మంత్రులందరికీ రాజధానిలో జూబ్లీహిల్స్లోని తన ఇంట్లో విందు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది.

### - పార్టీ పెద్దల అనుగ్రహం ఉందా?

పీసీసీ రాష్ట్ర కార్యవర్గ కూర్పు, మంత్రి వర్గ విస్తరణ కాంగ్రెస్ పార్టీకి కత్తిమీద సాములా మారింది. సీఎం రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ ఇప్పటికీ ఈ రెండు అంశాలపై కసరత్తు చేస్తూనే ఉన్నారు. కానీ.. అవి ఎంతకీ తెమలడం లేదు. పార్టీలో 2017 నుంచి ఉంటూ, నిబద్ధతతో పనిచేస్తున్న వారికి పదువులు కట్టబెట్టేందుకు పార్టీ పెద్దలు సూత్రప్రాయంగా అంగీకరించినప్పటికీ, సామాజికవర్గాల వారీగా పదవులు కట్టబెట్టటం సీఎం, పీసీసీ అధ్యక్షుడికి పెద్ద సవాలుగా మారింది. ఇటీవల సీఎం, పీసీసీ అధ్యక్షుడు ఢిల్లీలో మూడురోజుల పాటు మకాం వేసి అక్కడే ఉన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ పార్టీ తన కుటుంబంతో కలిసి పార్టీ అగ్రనేత రాహుల్గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. కానీ, పీసీసీ కార్యవర్గం కూర్పు, మంత్రి వర్గ విస్తరణ అంశంపై చర్చకు వచ్చిందనే విషయంపై ఎలాంటి స్పష్టత లేదు. మరోవైపు సీఎంకు రాహుల్గాంధీ అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదనే చర్చ నడిచింది. దీనిపై బీజేపీ నేతలు సైతం అనేక సెటైర్లు వేశారు. ఇంకోవైపు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఢిల్లీలో అందుబాటులో లేరని, ఆయన వ్యక్తిగత పనులపై ఇతర ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని తెలిసింది. మల్లిఖార్జున ఖర్గే సై.. అంటే పీసీసీ పదవులు, మంత్రివర్గ విస్తరణపై స్పష్టత వస్తుందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

### - సీఎం విందు వెనుక..

సీఎం రేవంత్రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తన స్వగృహంలో బుధవారం రాత్రి మంత్రివర్గంతో విందు ఇచ్చారు. విందు తర్వాత వారితో భేటీ అయ్యారు. విందుకు మంత్రి సీతక్క మినహా మిగతా మంత్రులందరూ హాజరయ్యారని సమాచారం. ఈ భేటీలో సీఎం అనేక సంక్షేమ పథకాల అమలును సమీక్షించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంపై మంత్రివర్గం చర్చించినట్లు ప్రచారం జరుగుతున్నది. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా పథకం అమలు చేయాలని, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పథకం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించినట్లు తెలిసింది. అలాగే రైతుభరోసాపై కొంతమేరకు చర్చ సాగిందని బోగట్టా. ఇక మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పుపైనా చర్చ సాగిందని తెలియవచ్చింది. మరోవైపు ఇవే అంశాలపై చర్చించేందుకు సీఎం రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ మరోసారి హస్తినకు వెళ్లనున్నారు. మరి ఈసారైనా ఆ రెండు అంశాలపై అధిష్ఠానం స్పష్టత ఇస్తుందో లేదో.. వేచిచూడాల్సిందే.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి డెయిరీ ఏర్పాటు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గం లోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా, మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. ములుకనూరు మహిళా డెయిరీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు మాట్లాడుతూ డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉంటుందని, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ అధికారులు లత, సుందర్ రావు, ఇతర అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆక్షేపణీయం

- క్షమించరాని విషయం
- దేవుడిపైన దండెత్తుతారా
- కవిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ రవీందర్ రావు



అక్షరదర్బార్, వరంగల్: లేఖ అంశంపై ఎమ్మెల్సీ కవిత మాట్లాడిన తీరు ఆక్షేపణీయమని, క్షమించరాని విషయమని బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ లీక్ కావటం, దీనిపై కవిత చేసిన వ్యాఖ్యలతో తలెత్తిన పరిణామాలపై ఆయన గురువారం ఒక న్యూస్ ఛానల్ తో మాట్లాడారు. బీఆర్ఎస్ లో కవిత వ్యాఖ్యలపై తొలిసారిగా స్పందించిన రవీందర్ రావు ఏమన్నారంటే ఆయన మాటల్లో... తాజా పరిణామాలను పరిశీలిస్తున్నం. టీవీల ద్వారా అన్ని చూస్తున్నాం. వారు మాట్లాడుతున్న తీరు గమనిస్తున్నాం. ఇంకా మా అధిష్టానం నుంచి స్పష్టమైన విషయమైతే లేదు. సంయమనం పాటించాలని, ఏ రకమైన కామెంట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చిండ్లు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మేము కూడా చూస్తున్నాం. అయితే ఆమె మాట్లాడిన తీరు ఆక్షేపణీయం. క్షమించరాని విషయం. మా సార్.. వారి ఫాదర్ ఏమి నిర్ణయం తీసుకుంటారని వేచి చూడాలి. ఓపిక లేకపోతే ఎట్లా. కేసీఆర్ గారు మాట్లాడుతారు . దృష్టికొచ్చింది ఓకే. ఇప్పుడు కాళేశ్వరంపైన నోటీసులు వచ్చాయి. దానిపై న్యాయనిపుణులతో మాట్లాడుతున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు బెదిరిస్తున్న తీరు చూస్తున్నారు. కొంపలు అంటుకపోతలేవు కదా. ఎందుకు తొందర పడాలి. కాళేశ్వరం విచారణ ముగిసిన తర్వాత లేఖ అంశం తెలుస్తారు కదా. కేసుఆర్ గారు ఎటు పోతారు. ఎందుకు అంత జిద్దుగా వెళ్లాలి. లేఖ అంశాన్ని దేవుడే చూసుకుంటాడు. దేవుడిపై భారం వేసి ఉండాలి కదా. లక్షలాది మంది ప్రజలు ఆ దేవుడి కోసం ఎదురుచూస్తున్నారు. ఓపిక ఉండాలి కదా. దేవుడిపైన దండెత్తుతారా. లేఖ రాయడం విషయం కాదు. లేఖ రాసే సాంప్రదాయం ఉంది. అయితే లేఖ లీక్ కావటం వెనుక దేవుడి చుట్టూ దయ్యాలు ఉన్నాయని అనటం సరైనది కాదు. బీఆర్ఎస్ ఒక రాజకీయ పార్టీనే కాదు ఉద్యమ పార్టీ కూడా. తాజా పరిణామాలతో కుటుంబ పార్టీ అనే విధంగా ముందుకు తీసుకువస్తున్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల నేత. ఈ రాష్ట్రాన్ని తెచ్చిన నేత. మా నాయకుడి ఆదేశాలను శిరసావహిస్తాం. విభేదించడం సరైనది కాదు. ఇది మంచి లైన్ కాదు. కచ్చితంగా చర్చిస్తం. ఎవరైనా నాయకుడి మనోభావాలను గౌరవించాల్సిందే. నాయకుడు ఆదేశాలను పాటించాల్సిందే. ప్రజల ఆకాంక్ష కూడా ఉంటది. కుటుంబ సభ్యులైనంత మాత్రాన వ్యక్తిగతంగా మాట్లాడటం సరైనది కాదు. నోటీసులు ఇచ్చి జైలు పాలు చేయాలని చూస్తున్న కుట్రలో భాగస్వాములు కావద్దు. ఓపిక పట్టలేరా. ప్రతిష్టను కూతురే దెబ్బతీయద్దు కదా. బేధాభిప్రాయాలు ఉన్నప్పుడు కాగితం ఎందుకు రాయాలి. భిన్నాభిప్రాయాలు ఉంటే రాద్ధాంతం ఎందుకు చేయాలి. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్నప్పటి నుంచే సమస్య పెరిగింది . ఎయిర్ పోర్టులో మీడియాతో కవిత మాట్లాడుతూ తాను లేఖ ఎలా లీకైందో మాట్లాడుతాం అనాలి కదా. మేం తేల్చుకుంటాం. మా కేసీఆర్ తెలుస్తరు అంటే కథ ఓడిసిపోయేది. చుట్టూ దయ్యాలు ఉన్నాయి అనడంతోనే ఘర్షణ మొదలైందని రవీందర్ రావు అన్నారు.

# ఎంపీడీవోల బదిలీలకు రంగం సిద్ధం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: గత పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఫిబ్రవరి 2024ల లో బదిలీ అయిన 350 మందికి పైగా ఎంపీడీవో లను తిరిగి యధా స్థానాలకు బదిలీ చేయాలని ప్రభుత్వం ఎట్టకేలకు నిర్ణయించిందని తెలిసింది ఈ క్రమంలో 317 జీవో ప్రకారం ఎన్నికల కోడ్ కారణంగా బదిలీ అయిన ఎంపీడీవోలు సొంత జిల్లాలకు బదిలీ కానున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఫైల్ పై సంతకం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తమను తిరిగి బదిలీ చేయాలని పలుమార్లు వినతులు చేసిన ఎంపీడీఓల అభ్యర్థనలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది ప్రస్తుతం సీఎం సంతకం కోసం ఎంపీడీఓ లు ఎదురుచూస్తున్నారు వచ్చే వారం పది రోజుల్లో ఎంపిడిఓ బదిలీలు కావచ్చు అని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై
# చర్యలు తీసుకోవాలి

**బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్**

నర్సంపేట అక్షర దర్బార్#రైతులను మోసం చేసే కాలం చెల్లిన నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనిబీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ అధికారులను కోరారు. గురువారం మేరకు నర్సంపేట ఆర్డీవో తాహాసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు పురుగు మందులు విక్రయించ కుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు రాష్ట్రవ్యాప్తంగావ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ లేని షాపులను ప్రభుత్వ అనుమతి లేని షాపులను తక్షణమే సీజ్ చేయాలనీ కోరారు. సన్న కారు చిన్న కారు రైతాంగానికి మధ్య దళారుల నుండి నష్టం వాటిల్లకుండా కాపాడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నకిలీ విత్తనాలు అమ్మకుండా.. ఈ రాష్ట్ర రైతాంగం తరపున బీసీ రాజ్యాధికార సమితి కొట్లాడుతుం దని తెలిపారు. ప్రతి సంవత్సరము నకిలీ విత్తనాల ద్వారా నష్ట పోయిన రైతాంగం తో కలిసి రోడ్డుపైన ధర్నాలు రాస్తారోకోలు చేస్తామన్నారు పాలకపక్షంగాని ప్రతిపక్షం గానీ విత్తనాల పైన ప్రత్యేక దృష్టి సారించి చిన్న సన్నకారు రైతులకు నష్టం వాటిల్ల కుండా పోలీసు అధికారులు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వంగ రవి కొక్కు అశోక్ ,సిలువేరు రవీందర్, కీసరి మొగిలి ,దనసరి అఖిల్, ఈసం సురేష్ , తదితర రైతులు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# నిర్లక్ష్యంపై పొంగులేటి ఆగ్రహం

- **ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై ఇన్చార్జి మంత్రి సమీక్ష**
- **పాల్గొన్న మంత్రులు సీతక్క, సురేఖ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

అక్షరదర్బార్, హనుమకొండ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అనుమతుల మంజూరులో నిర్లక్ష్యంపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 6లోపు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. లబ్ధిదారుల జాబితాలోని ప్రొసీడింగ్స్ కాపీలను అందించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. నకిలీల నియంత్రణకు పోలీసు, వ్యవసాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఆయన గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ తదితర అంశాలపై రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలసి జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులకు సంబంధించి వివిధ అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిగింది.




ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల ప్రభుత్వ ఉన్నతాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.




# తొర్రూరులో జోరుగా 'రియల్' దందా

- వ్యవసాయ భూమిని వెంచర్ గా మార్చేసిన వైనం
- ప్రభుత్వ స్థలం నుంచి వెంచర్ కు దారి ఏర్పాటు
- అమాయకులకు ప్లాట్లు అంటగట్టే ప్రయత్నం
- నిద్రమత్తులో సంబధిత అధికారులు

అక్షర దర్బార్, తొర్రూరు : మహబూబాబాద్ జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. పచ్చని పంట పొలాల్లో వెంచర్లు వేస్తూ.. అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీలో తాజాగా వెలసిన ఓ భారీ నాన్ లేఅవుట్ వెంచర్ కథ. మహబూబాబాద్ జిల్లా కేంద్రం తర్వాత అతిపెద్ద పట్టణంగా పేరుగాంచిన తొర్రూరు రెవెన్యూ పరిధిలోని అన్నారం రోడ్డులో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి భూదందాకు తెరలేపారు. 118వ సర్వే నెంబర్ లో గల వ్యవసాయ భూమిలో దాదాపు 18 ఎకరాల పైచిలుకు ఓ భారీ నాన్ లేఅవుట్ ప్రాజెక్ట్ ని ప్రారంభించి ప్లాట్ల అమ్మకానికి సిద్ధమయ్యాడు. ఏదైనా వ్యవసాయ భూమిలో నిర్మాణాలు, వ్యాపారాలు చేపట్టాలంటే ముందుగా ఆ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాల్సి ఉంటుంది. కానీ తొర్రూరులోని సదరు రియల్టర్ నాలా కన్వర్షన్ చేయకుండానే ప్లాట్లుగా విభజించి రిజిస్ట్రేషన్ కు సిద్ధమైనట్లు సమాచారం. అంతేకాకుండా మున్సిపల్, డీటీసీపీ అనుమతులు లేకుండానే ప్లాట్ల అమ్మకానికి అంతా సిద్ధం అన్నట్లు రియల్ ఎస్టేట్ ఎజెంట్లతో ప్రచారం ముమ్మరం చేస్తున్నాడు. అక్రమ లేఅవుట్ లు నిర్మించి అందులోని ప్లాట్లను అమాయకులకు అంటగట్టి సొమ్ము చేసుకోవాలని చూస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా పై అధికారులు ఎలాంటి చర్యలకు సిద్ధపడతారో మరి...

### అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకుంటాం

**శాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్, తొర్రూరు**




తొర్రూరు మున్సిపల్ పరిదిలో రియల్టర్లు అనధికారికంగా వెంచర్లు నిర్మించి ప్లాట్లు విక్రయిస్తే చర్యలు తప్పవు. 118వ సర్వే నెంబర్లో వెలసిన భారీ వెంచర్ అక్రమం. ఇప్పటికే భూ యాజమానులకు నోటీసులు ఇచ్చాం. రెండు, మూడు రోజుల్లో చర్యలు తీసుకుంటాం.



# మిషన్ భగీరథ పైపు లీకేజ్

- వృథాగా పోతున్న నీరు
- పట్టించుకోని అధికారులు

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని బొత్తల తండా శివారులో మిషన్ భగీరథ పైపు లీకేజీ కావడంతో నీరంతా వృధాగా పోతుంది. ప్రస్తుతం మిషన్ భగీరథ పైపు లీకేజై నీరంతా వృధాగా పోతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. అధికారులు స్పందించి పైపు లీకేజీ కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇంటిగ్రేటెడ్ గురుకులం మంజూరు హర్షణీయం

**సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలభిషేకం**

అక్షర దర్బార్,తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని మంజూరు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద బిడ్డలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని



విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డిలు 18 నెలల కాలంలోనే వందల కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్, చెవిటి సధాకర్, పింగిలి ఉష, బూర్గుల ప్రశాంతి, బిక్షం గౌడ్, దొంగరి శంకర్, నల్లపు రాజు, వెన్నెం సోమిరెడ్డి, సహదేవ్, ఇమ్మడి శ్రీనివాస్, రాజేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రమేష్ నాయక్, మహేష్ యాదవ్, బానోత్ సాగర్, గిరిధర్, వెలుగు

# పుష్కర ఆదాయం రూ.2.83 కోట్లు

**- కాళేశ్వరం వచ్చిన 30 లక్షల మంది భక్తులు**

అక్షరదర్బార్, కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ఈనెల 15 నుంచి 26 వరకు12 రోజులపాటు సరస్వతి పుష్కరాలు విజయవంతంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాళేశ్వరంలోని పుష్కర హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు లెక్కించారు. 12 రోజులకు గాను రూ.2.83 కోట్ల ఆదాయం సమకూరినట్లు గురువారం వెల్లడించారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా వచ్చిన ఈ సరస్వతి పుష్కరాలకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్ తదితర రాష్ట్రాల నుంచి 30 లక్షల మంది భక్తులు వచ్చారని అధికారులు పేర్కొన్నారు. 1,37,440 వాహనాల ద్వారా భక్తులు కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు చేరుకున్నట్లు తెలిపారు.



## శాయంపేట మండల సమైఖ్య అధ్యక్షురాలిగా సుమలత



అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండల సమైక్య నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నట్లు ఏపీఎం శ్రీధర్ రెడ్డి తెలిపారు. అధ్యక్షురాలిగా మైలారం గ్రామానికి చెందిన గడిపే సుమలత, కార్యదర్శిగా పెద్దకొడపాక గ్రామానికి చెందిన అమ్మ వసంత, కోశాధికారిగా తాయంపేటకు చెందిన దాసరి కల్పన ఎన్నికైనట్లు ప్రకటించారు. అబ్జర్వర్లుగా ప్రవళిక, కవిత వ్యవహరించారు. ఏపీఎం శ్రీధర్ రెడ్డి, సీసీలు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



# రాంగ్ రూట్ లో రవాణా శాఖ

- ఇన్చార్జి డీటీసీ పాలనా అస్తవ్యస్థం
- డీటీఓ ఉన్నా పేరుకే
- వాటాల కోసం వారానికోసారి
- ప్రైవేట్ వ్యక్తులదే హవా?
- ఉన్నతాదికారికి ఏజెంట్ల ఫిర్యాదు
- అంతగా స్పందించని బాస్
- ఆర్టీఏలో ఆగమాగం




అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి రవాణా శాఖలో ఇంచార్జి పాలన నడుస్తోంది. పూర్తి స్థాయి ఉన్నతాదికారి లేకపోవడంతో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా పనుల నిమిత్తం ఆఫీస్ కు వస్తున్న వాహన దారుల నుంచి పెద్ద మొత్తంలో లంచాలు దండుకుంటున్నట్లు సమాచారం. ఆఫీస్ వ్యవహారాలను చక్క బెట్టాల్సిన ఇంచార్జిగా ఉన్న ఉన్నతాధికారి చుట్టపు చూపులాగా వారానికొకసారి ఆఫీస్ కు వచ్చి తనకు రావాల్సిన ముడుపులు పట్టుకెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా హనుమకొండ ఆర్ టీఏ కార్యాలయంలో పాలన గాడి తప్పిందనే ప్రచారం జరుగుతోంది.

### ప్రైవేట్ వ్యక్తిచే వసూళ్లు

ఆర్ టీఏ కార్యాలయంలో ఏ పని కావాలన్నా అధికారుల చేతులు తడపాలిసిందే. అక్కడ ఉన్న ఏజెంట్లు, ప్రైవేట్ వ్యక్తులు అధికారులు, సిబ్బందిని మచ్చిక చేసుకుని వాహన దారుల పనులు చేసి పెడతారు. ఇదంతా అక్కడ బహిరంగ రహస్యమే. అయినప్పటికీ కొంత మంది అధికారులు వ్యక్తిగతంగా ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని అదనపు సంపాదనకు తెరలేపారు. ఈ నేపథ్యంలో గతంలో ఇక్కడి పని చేసిన ఉన్నతాధికారి పక్క జిల్లాలో పని చేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇదే మంచి అవకాశంగా భావించిన పెద్ద సారు ఓ ప్రైవేట్ వ్యక్తిని హనుమకొండ కార్యాలయంలో పెట్టుకుని నెలకు రూ.లక్షలు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

### ఎంవీఐలు ముగ్గురు ముగ్గురే..!

**హనుమకొండ కార్యాలయంలో పాలనా గాడి తప్పిందంటే అక్కడ విధుల్లో ఉన్న ముగ్గురు ఎంవీఐలే ప్రధాన కారణామనే విమర్శలు లేకపోలేదు. సీనియర్ అధికారి ఉన్నపటికీ జూనియర్ కు ఇంచార్జి డీటీఓ బాధ్యతలు అప్పగించడం ఒక కారణమనే ప్రచారం జరుగుతుంది. వారు సైతం సిబ్బందితో మీలాఖత్ అయి అందినకాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంచార్జ్ డీ టీ ఓ ఉన్నపటికీ ఉన్నతాధికారి అయన పనుల్లో వేలు పెడుతూ అక్రమ సంపాదనను తన వైపునకు మల్లించుకుంటున్నట్లు సమాచారం. ఇటు అధికారులు, సిబ్బంది, ఏజెంట్ల పని తీరు, అదనపు వసూళ్లతో వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.**

### అధికారి కి ఏజెంట్ల ఫిర్యాదు

ఇంచార్జి ఉన్నతాధికారి ఆదేశాలతో ప్రైవేట్ వ్యక్తి కార్యాలయం లో అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు చుక్కలు చూపిస్తున్నట్లు సమాచారం. సార్ పేరిట పనికి రేట్లు పెంచి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అడ్డు చెబితే ఎక్కడ పనులు నిలిచి పోతాయోనని అన్ని వర్గాలు భరిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా వారానికొసారి వచ్చే ఇంచార్జి బాస్ గురువారం హనుమకొండ కార్యాలయానికి వచ్చారు. దీంతో చాలా రోజులుగా ప్రైవేట్ వ్యక్తి అదనపు వసూళ్ల పై రగిలి పోతున్న కొందరు ఏజెంట్లు సదరు పెద్ద సార్ ను కలిసి అతడి పై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఖంగుతిన్న అధికారి తన మనిషి పైన ఫిర్యాదు చేయడం తో అతడిని పిలిచి పాత రేట్లు తోనే డబ్బులు తీసుకోవాలని సున్నితంగా మందలించినట్లు సమాచారం. అసలు అధికారి అయి ఉండి ప్రైవేట్ వ్యక్తులను నియమించుకోవడమే నేరం. అలాంటిది సదరు వ్యక్తిని తన మనిషిగా పెట్టుకుని పెద్ద మొత్తంలో వసూల్ చేయ వద్దని చెప్పడం పట్ల విమర్శలు వినవస్తున్నాయి.

## మీసేవా కేంద్రాలను తనిఖీ చేసిన ఈడీఎం



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

అక్షర దర్బార్ చిట్యాల : విద్యుత్తు శాఖ మూలంగా చిట్యాల మండలంలోని గిద్దముత్తారం గ్రామంలో గల పంచిక కొమురయ్యకు చెందిన పాలిచ్చే బర్రె మృతి చెందింది. గురువారం ఉదయం మేతకు వెళ్లిన సందర్భంగా గ్రామ శివారులో గల బింగి తిరుపతి చేను దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ దగ్గర మేస్తున్న క్రమంలో విద్యుత్తు షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. మృతి చెందిన బర్రె విలువ దాదాపు రూ.60 వేలపైనే ఉంటుంద ని వారు చెప్పారు. పాడి గేద మృతితో తీవ్రంగా నష్టపోయిన పంచక కొమురయ్యను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నాచినపల్లి పీఏసీఎస్ పీఐసీ పర్సన్ ఇన్చార్జిగా రాజేశ్వరరావు




దుగ్గొండి, అక్షర దర్బార్, దుగ్గొండి మండలం నాచినపల్లి ప్రాథమిక సహకార సంఘం పి ఐ సి పర్సన్ ఇన్చార్జిగా సుకినే రాజేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. మాజీ సహకార సంఘం చైర్మన్ పర్సన్ ఇంచార్జ్ అధ్యక్షుడిగా రాజేశ్వరరావు నియామకమయ్యాడు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. రాజేశ్వరరావును మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి చంద్రమౌళి, మాజీ చైర్మన్ గుడిపల్లి జనార్ధన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు మాజీ డైరెక్టర్లు గొర్రె జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివాజీ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొరాల లింగయ్య తిమ్మంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రె జనార్ధన్ రెడ్డి నాచినపెల్లి గ్రామ అధ్యక్షులు నర్రారంగారెడ్డి, రైతులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు నల్ల శ్యాంసుందర్ రెడ్డి గొసంగి పురుషోత్తం మెరుగు రాజు తుమ్మలపెల్లి సదానందం హనుమకొండ లలిత బాబు సాంబయ్య, సురావుసంజీవరావు, మోకిడే ప్రభాకర్ నరహరి.భాస్కర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## నూతన డీఆర్డిఓగా బాలకృష్ణ బాధ్యతల స్వీకరణ



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: సిద్దిపేటలో అదనపు డిఆర్డిఓగా పని చేస్తున్న బాలకృష్ణ భూపాలపల్లి డిఆర్డిఓగా నియమితుల య్యారు. ఇక్కడ డిఆర్డిఓ గా పనిచేస్తున్న నరేష్ జగిత్యాల జెడ్పీ డిప్యూటీ సీఈఓగా బదిలీ అయ్యారు. నూతన డీఆర్డీఓగా నియమితులైన బాలకృష్ణ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు.

## తహసీల్దార్ ను కలిసిన రైతు సంఘం నాయకులు



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన గుజ్జుల రవీందర్ రెడ్డిని గురువారం రోజున తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మర్యాద పూర్వకంగా తహసిల్దార్ కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని అధ్యక్షులు వాంకే రాజు, ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లోకేటి నగేష్, యూత్ నాయకులు నారగాని రాకేష్ గౌడ్, లోనే సతీష్ తదితరులు పాల్గొన్నారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915